




ఆదివారం 12-4-2026 పేజీలు : 7

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:సంగారెడ్డి, ఏప్రిల్ 11:** మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు జిల్లాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, శాసనసభ్యులు

మిగతా 5లో...

## ఐలాపూర్‌లో హైడ్రా
# సర్జికల్ స్ట్రైక్

- అక్రమ నిర్మాణాల నేలమట్టం
- 20 ఏళ్ల భూదందాకు చెక్
- భారీ పోలీసు బందోబస్తులో కొనసాగుతున్న కూల్చివేతలు
- పేదల ఇళ్లకు ముట్టుకోకుండా ఖాళీ భూముల రక్షణ
- ఆరు అంతస్తుల భవనం కూల్చివేతతో సంచలనం
- -హైకోర్టు ఆదేశాల అమలు పేరుతో కఠిన చర్యలు



**అమీన్ పూర్/ప్రజాజ్యోతి**

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్‌లో హైడ్రా చేప ట్టిన భారీ కూల్చివేతలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారా యి. భారీ పోలీసు బందోబస్తు మధ్య కొనసాగుతున్న ఈ ఆపరే షన్‌లో ఆక్రమణలను లక్ష్యంగా చేసుకుని హైడ్రా కఠిన చర్యలు తీసుకుంటోంది.



రెవెన్యూ, మున్సిపల్ శాఖల సమన్వయంతో హైడ్రా యంత్రాంగం వ్యవస్థీకృతంగా ఈ ఆపరేషన్‌ను ముందుకు తీసుకెళ్తోంది.అమీన్ పూర్ జిహెచ్‌ఎంసి పరిధిలోని ఐలాపూర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములపై సాగుతున్న ఈ చర్యల్లో ముఖ్యంగా అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చివేస్తున్నారు. అయితే ఇప్పటికే నివాసం ఏర్పాటు చేసుకున్న పేదలు, సామాన్య ప్రజల ఇళ్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవడం విశేషం. ఐలాపురం తండాతో పాటు గ్రామంలోని నివాస ప్రాంతాలను పూర్తిగా మినహాయిస్తూ ఖాళీగా ఉన్న భూములపై మాత్రమే చర్యలు కొనసాగిస్తున్నారు.

మిగతా 4లో...

## అడ్రస్లకు చేరవలసిన ఆధార్ కార్డులు అడవిపాలు


**కొడిపల్లి గ్రామ శివారు అటవీ ప్రాంతంలో వేలాది గా పారబోత**

**విస్మయం వ్యక్తం చేస్తున్న ప్రజలు**



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 11**

తపాల ద్వారా ఇంటింటికి చేరవలసిన ఆధార్ కార్డులు, ఎంవోలు , మెమోలు చాలాన్లు పలు కార్డులు కౌడిపల్లి గ్రామ శివారు బట్టమ్మ ఆలయం వద్ద పారబోసిన సంఘటన శనివారం వెలుగు చూసింది వివరాల ప్రకారం బట్టమ్మ ఆలయం వద్ద రోడ్డు పక్కన అటవీ ప్రాంతంలో వేలాదిగా తపాల శాఖకు చెందిన ఉత్తరాలు ఆధార్ కార్డులు తదితర కార్డులు కలకలం రేపాయి మెదక్ జిల్లా శివంపేట మండలం సంబంధించిన తపాలా శాఖకు సంబంధించిన మీ ఉన్నాయి ఆ కార్డులు మొత్తం 2021 22 23 సంబంధించినవి లభ్యమయ్యాయి ఎంతోమంది లబ్ధిదారులు విలువైన కోల్పోయారో వాటిని చూస్తే అర్థమవుతుంది ఇంత నిర్లక్ష్యం తప్పల శాఖకు తగునా అని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు.



## రాయికోడ్‌లో ఘనంగా ముగిసిన వీరభద్రేశ్వర జాతర ఉత్సవాలు

**రాయికోడ్ ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలోని గల ప్రసిద్ధి చెందిన శ్రీ వీరభద్రేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. వారం రోజుల పాటు భక్తి శ్రద్ధల మధ్య కొనసాగిన ఈ జాతరలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, రథోత్సవం నిర్వహించగా, మండలంలో భక్తి పరవశం నెలకొంది.

మిగతా 5లో...


# ఎండలతో ఇబ్బందులు.. విధుల్లో మార్పు కోరిన కార్మికులు

## మున్సిపల్ కార్యాలయం ముందు సీఐటీయూ ధర్నా



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 11 :** ఒంటి పూట విధులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తూప్రాన్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు విధులను బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధరణా నిర్వహించారు. ఈ ఆందోళనలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్ర ఎండల కారణంగా కార్మికులు వాంతులు, విరోచనాలతో అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. సమస్యలను అధికారులకు పలుమార్లు వినిపించినప్పటికీ సరైన స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. ఒంటి పూట విధులు అమలు చేయాలని కోరుతూ వెళ్లిన కార్మికులను విధులకు అనుమతించకపోవడం సరైంది కాదని మండిపడ్డారు. కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని, కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. వెంటనే ఒంటి పూట విధులు అమలు చేసి కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు బాబు, స్వామి, సురేష్, కృష్ణ, నర్సింలు, లక్ష్మి, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎంజెపి పాఠశాలలో ఎస్ఓఈ లెవల్-II పరీక్ష..




కౌడిపల్లి ప్రజాజ్యోతి ఏప్రిల్ 11

మండల పరిధిలోని తునికి ఎం జె పి బాలుర గురుకులం పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి 8 తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహించే స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లెవల్-II స్క్రీనింగ్ పరీక్ష శనివారం రోజున నిర్వహించారు మెదక్ జిల్లాలోని అన్ని ఎంజేపీ సంస్థల విద్యార్థుల కోసం పరీక్ష నిర్వహించారు ఎస్ ఓ ఈ పరీక్షకు 14 మంది బాలికలు మరియు 9 మంది బాలురు 23 మంది విద్యార్థులు, పరీక్షకు హాజరయ్యారు. వీరు ముందుగా నిర్వహించిన లెవల్-× పరీక్షలో ఉత్తీర్ణులై, లెవల్-II పరీక్షకు అర్హత సాధించాని పాఠశాల ప్రిన్సిపల్ హరిబాబు తెలిపారు. స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రవేశాలు ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ప్రముఖ పాత్ర వహిస్తాయని ప్రిన్సిపల్ హరిబాబు తెలిపారు.

# పేకాట స్థావరంపై దాడి..

## ఆరుగురు అరెస్టు, రూ.7,800 నగదు 6 సెల్‌ఫోన్లు స్వాధీనం

**ప్రజా జ్యోతి రేగోడ్ (ఏప్రిల్ 11):** పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేశారు. ఎస్ఐ పోచయ్య తెలిపిన వివరాల ప్రకారం రేగోడు మండలంలోని సిందోల్ గ్రామ శివారులో చింత చెట్టు కింద ఖాళీ స్థలంలో కొందరు వ్యక్తులు పేకాడుతున్నట్లు సమాచారం అందింది. నమ్మదగిన సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేసినట్లు ఎస్సై తెలిపారు. పేకాడుతున్న తొమ్మిది మంది ఉన్నారని ముగ్గురు పారిపోయినట్లు తెలిపారు. ఆరుగురు వ్యక్తులను అరెస్టుచేసి వారి నుంచి రూ.7,800 నగదు,6 సెల్‌ఫోన్లు,ఒక్క ద్విచక్ర వాహనం,ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా అక్రమ కార్యా కలాపాలకు పాల్పడితే కఠిన




చర్యలు తీసుకుంటామని రేగోడు ఎస్సై పోచయ్య హెచ్చరించారు.

# ఎంజెపి గురుకులం పాఠశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 11



కౌడిపల్లి మండల పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకులం పాఠశాల తునికి లో శనివారం రోజున మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించు కున్నారు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ హరిబాబు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలు గురించి తెలిపారు ఆయన ఆశయ సాధన కోసం అందరు కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గురుకులం పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాత్రివేళ అక్రమ ఇసుక రవాణా..

**నర్సాపూర్, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)** మండలంలో ఇసుక మాఫియా రెచ్చిపోతోంది. రాత్రి వేళల్లో తనిఖీలు ఉండవన్న ధీమాతో అక్రమార్కులు యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. శనివారం రాత్రి చింతకుంట వైపు నుంచి అనుమతులు లేని అక్రమ ఇసుకతో నిండిన స్వరాజ్ ట్రాక్టర్లు నర్సాపూర్ పట్టణ సమీపంలోని చైతన్యపూర్ కాలనీ మీదుగా సీతారాంపూర్ గ్రామానికి తరలి వెళ్ళింది. జాతీయ రహదారిపై ఇంత బహిరంగంగా అక్రమ రవాణా సాగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. క్షేత్రస్థాయిలో నిఘా ఉంచాల్సిన పెట్రోలింగ్ వాహనాలు సైతం కానరాకపోవడం అక్రమార్కులకు వరంగా మారింది. అధికారుల కళ్లు గప్పి రహదారుల వెంట ఇసుకను తరలిస్తున్నా, యంత్రాంగం పట్టనట్లు వ్యవహరిస్తుండ



టంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి రాత్రి వేళల్లో తనిఖీలు ముమ్మరం చేయాలని, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా శ్రీ బేతాళ స్వామి పాచిబండ్ల ప్రదర్శన.



**అల్లాదుర్గం ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం.. ప్రసిద్ధి చెందిన అల్లాదుర్గం బేతాళ స్వామి జాతర ఉత్సవాలలో భాగంగా చివరి ఘట్టమైన స్వామి వారికి పాచి బండ్ల ప్రదర్శన తో బేతాళ స్వామి జాతర ఉత్సవాలు శనివారం ముగిసాయి. స్వామివారికి పాచిబండ్ల పురస్కరించుకొని వివిధ గ్రామాల ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు తమ జాతరబండ్ల వద్ద డప్పు వాయిద్యాలు, నృత్యాలు ప్రదర్శిస్తూ బేతాళ స్వామి కి గోవిందా గోవిందా అంటూ ఆలయం చుట్టూ భక్తిశ్రద్ధలతో ఐదుసార్లు జాతర ప్రదక్షిణలు చేసి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం బేతాళ స్వామివారి ఆలయం నుండి జాతర బండ్లను దుర్గామాత, పోచమ్మ ఆలయాలకు చేరుకొని చుట్టూ ఐదు ప్రదక్షణలు నిర్వహించారు. జాతర చివరి రోజు కావడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు వందలాది మంది తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వారం రోజులపాటు ఎంతో అంగారంగా వైభవంగా జరిగిన జాతర ఉత్సవాలు పాచి బండ్ల ప్రదర్శనతో ముగిసింది.

# తప్పించబోయిన పొదల్లోకి దూసుకెళ్లిన కారు..!




**నర్సాపూర్, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)** మెదక్-హైదరాబాద్ జాతీయ రహదారిపై శనివారం రాత్రి వరుస ప్రమాదాలు జరిగాయి. స్థానికుల కథనం ప్రకారం.. రెడ్డిపల్లి సమీపంలో ఒక ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోగా, వెనుక నుంచి వచ్చిన మరో రెండు ద్విచక్ర వాహనాలు దానిని ఢీకొన్నాయి. ఈ క్రమంలో రోడ్డుపై పడి ఉన్న బాధితులను తప్పించబోయి, వెనుక వస్తున్న కారు అదుపుతప్పి పక్కనే ఉన్న పొదల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో నలుగురు తీవ్రంగా గాయపడగా, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు వెంటనే క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

## ఘనంగా బడి బాట కార్యక్రమం నిర్వహణ



**రాయికోడ్ ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)**

మండల పరిధిలోని మహమ్మదాపూర్ గ్రామంలో బడి బాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి (ఎంఈఓ) జి. నర్సిములు ఉపాధి హామీ కూలీలు పని చేస్తున్న స్థలానికి వెళ్లి వారితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ.. తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలను వివరించారు. ప్రతి విద్యార్థి పాఠశాలలో చేరేలా చేయడం, చదువు మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలకు చేర్చడం బడి బాట కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ పాటేల్ ఆధ్వర్యంలో, గ్రామ ప్రజల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ కే. నగేష్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ అంజి, ఉపాధ్యాయులు సతీష్ కుమార్, నల్లంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదన్ గోపాల్, రాయికోడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సీఆర్పీ రాజు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు



**నారాయణఖేడ్, ఏప్రిల్ 11:**

నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ భవన్‌లో అంబేద్కర్ పూలే సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమం అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీమ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం రహీమ్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యానికి పూర్వమే పూలే మూఢనమ్మకాలు, బాల్య వివాహాలపై పోరాడి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని అన్నారు. మహిళా అభివృద్ధి, కుల నిర్మూలన కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. అలాగే, తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి స్త్రీ విద్య, దళితుల హక్కుల కోసం పోరాడి, సత్యశోధక్ సమాజ్ స్థాపించిన ఘనత పూలే దంపతులకు దక్కిందని తెలిపారు. విద్య ప్రాముఖ్యతను గుర్తించి మహిళలు కూడా చదువుకోవాలని ప్రోత్సహించిన వారి గొప్పతనాన్ని నేటి తరాలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పూలే సేవా సమితి డివిజన్ అధ్యక్షులు ఎస్. నర్సింలు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కాన్సీరాం, కెవిపియస్ కొఠారి నర్సింలు, సిపిఐ నాయకులు చిరంజీవి, న్యాయవాదులు నాథన్ ద్యాని, అలిగే జీవన్, అంబేద్కర్ భవన్ ఇంచార్జి బీమా సేన, అంబేద్కర్ సంఘం నాయకులు అర్జున్, శివాజీ, మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు విశ్వనాథ్, నాగరాజ్, బీఎస్పీ తాలూకా అధ్యక్షుడు అనుముల తుకారాం, శివానంద, అతిమ్యాల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐలాపూర్‌లో హైడ్రా సర్జికల్ స్ట్రైక్

**అక్రమ నిర్మాణాల నేలమట్టం**

**20 ఏళ్ల భూదందాకు చెక్**

**భారీ పోలీసు బందోబస్తులో కొనసాగుతున్న కూల్చివేతలు**

**పేదల ఇళ్లకు ముట్టుకోకుండా ఖాళీ భూముల రక్షణ**

**ఆరు అంతస్తుల భవనం కూల్చివేతతో సంచలనం**

**-హైకోర్టు ఆదేశాల అమలు పేరుతో కఠిన చర్యలు**





**అమీన్ పూర్/ప్రజాజ్యోతి**

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్‌లో హైడ్రా చేపట్టిన భారీ కూల్చివేతలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. భారీ పోలీసు బందోబస్తు మధ్య కొనసాగుతున్న ఈ ఆపరేషన్‌లో ఆక్రమణలను లక్ష్యంగా చేసుకుని హైడ్రా కఠిన చర్యలు తీసుకుంటోంది. రెవెన్యూ, మున్సిపల్ శాఖల సమన్వయంతో హైడ్రా యంత్రాంగం వ్యవస్థీకృతంగా ఈ ఆపరేషన్‌ను ముందుకు తీసుకెళ్తోంది. అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని ఐలాపూర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములపై సాగుతున్న ఈ చర్యల్లో ముఖ్యంగా అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చివేస్తున్నారు. అయితే ఇప్పటికే నివాసం ఏర్పాటు చేసుకున్న పేదలు, సామాన్య ప్రజల ఇళ్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవడం విశేషం. ఐలాపురం తండాతో పాటు గ్రామంలోని నివాస ప్రాంతాలను పూర్తిగా మినహాయిస్తూ ఖాళీగా ఉన్న భూములపై మాత్రమే చర్యలు కొనసాగిస్తున్నారు.

### ఆరు అంతస్తుల భవనం నేలమట్టం

ఈ ఆపరేషన్‌లో ప్రధానంగా చర్చనీయాంశంగా మారింది అజీమ్ నిర్మించిన ఆరు అంతస్తుల భవనం పూర్తిగా కూల్చి వేశారు, ఆయన వ్యవసాయ క్షేత్రంలో ఉన్న విలాసవంతమైన భవనాన్ని కూడా కూల్చివేశారు, అక్రమంగా నిర్మించిన ఈ భారీ నిర్మాణాన్ని హైడ్రా యంత్రాంగం పూర్తిగా నేలమట్టం చేసింది. భవనంలో ఎవరూ స్థిరంగా నివాసం ఉండటం లేదని అధికారులు గుర్తించారు. అయితే భవన నిర్మాణదారుడు కొంతమందిని అద్దెకు ఉంచి, నివాసం ఉన్నట్లు చూపించే ప్రయత్నం చేసినట్లు హైడ్రా అధికారులు వెల్లడించారు. కూల్చివేతకు ముందు భవనంలో ఉన్న వారిని ఖాళీ చేయించి, భద్రతా చర్యల మధ్య నిర్మాణాన్ని తొలిగించారు.

### కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు

హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఈ కూల్చివేతలపై వివరాలు వెల్లడిస్తూ ఐలాపూర్ భూవివాదాల వెనుక ఉన్న వాస్తవాలను బయటపెట్టారు. ఈ ప్రాంత భూములపై 1998లోనే హైకోర్టు స్టేటస్ కో ఆదేశాలు ఇచ్చింది. అయినప్పటికీ ఆ ఆదేశాలను పట్టించుకోకుండా ఆక్రమణలు కొనసాగినట్లు తెలిపారు. ముఖీమ్ అనే వ్యక్తి ప్రభుత్వ భూములను ఆక్రమించి ఫామ్ హౌస్ నిర్మించుకున్నాడని, అదే కేంద్రంగా భూదందా నిర్వహించినట్లు పేర్కొన్నారు. 2006లో ప్రారంభమైన ఈ నిర్మాణం క్రమంగా 40 ఎకరాల వరకు విస్తరించిందని తెలిపారు.

### 20 ఏళ్లుగా సాగిన భూదందా

రంగనాథ్ వెల్లడించిన వివరాల ప్రకారం, ముఖీమ్ గత రెండు దశాబ్దాలుగా తన అనుచరులతో కలిసి భూదందా నిర్వహిస్తున్నాడు. ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించి ప్లాట్లుగా విభజించి విక్రయిస్తూ కోట్ల రూపాయలు సంపాదించినట్లు ఆరోపించారు.
పేద ప్రజలను లక్ష్యంగా చేసుకుని 100 గజాల ప్లాట్లను రూ.10 లక్షల చొప్పున విక్రయించినట్లు తెలిపారు. కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ అవి లెక్క చేయకుండా భూముల విక్రయాలు కొనసాగించడం ఆయన అక్రమాలకు నిదర్శనం అని పేర్కొన్నారు.

### హైకోర్టు ఆదేశాల ఉల్లంఘన

ఐలాపూర్ భూముల విషయంలో హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా వాటిని అమలు చేయకుండా అక్రమ నిర్మాణాలు కొనసాగినట్లు అధికారులు వెల్లడించారు. భూమి స్వరూపాన్ని మార్చకూడదనే ఆదేశాలను విస్మరించి భారీ నిర్మాణాలు చేపట్టడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. ఇటీవల జరుగుతున్న కూల్చివేతలపై హైకోర్టు ఎలాంటి స్టే లేదని కమిషనర్ స్పష్టం చేశారు. కొన్ని వర్గాలు సామాజిక మాధ్యమాల్లో తప్పుదారి పట్టించే ప్రచారం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు.

### భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం

ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రతి దశను జాగ్రత్తగా అమలు చేస్తున్నారు. అధికారులు ప్రజలకు భరోసా కల్పించారు. పేదలు కట్టుకున్న ఇళ్లకు ఎలాంటి హాని కలగదని, కేవలం అక్రమంగా ఆక్రమించిన ఖాళీ భూములపై మాత్రమే చర్యలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. గ్రామస్తులు, తండా నివాసితులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

### సోషల్ మీడియాలో అపోహలు

హైడ్రా చర్యలపై సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాన్ని అధికారులు ఖండించారు. కూల్చివేతలపై తప్పుడు సమాచారం వ్యాప్తి చెందుతోందని, ప్రజలు అధికారిక సమాచారం మాత్రమే నమ్మాలని సూచించారు.





# ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు



**జహీరాబాద్, ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి న్యూస్)**
మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి కార్యక్రమం స్థానిక అంబేద్కర్ భవన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. అట్టడుగు వర్గాల ప్రజల జీవితాల్లో అందాకారాన్ని తొలగించటం కోసం దీపంపట్టుకొని వెలుగును చూపుతూ నడిచిన ధీరోదాతుడు మహాత్మ జ్యోతిబాపూలే విద్యనే వికాసం అని భావించి ఎంతో మంది ప్రజల జీవితాల్లో వెలుగును నింపిన మహాత్ముడు జ్యోతిబాపూలే విద్య అనే విజ్ఞానాన్ని అందాకారంలో ఉన్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం వారి ఉన్నతికై కృషి సల్పిన మహానుభావుడు మహాత్మ జ్యోతిబాపూలే ముఖ్యంగా దళిత బహుజన వర్గాల్లో నిరక్షరాశులుగా ఉన్న మహిళా మణులను విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి ఆనాడే తన భార్య అయినటు వంటి మొట్టమొదటి భారత మహిళా ఉపాధ్యాయురాలు అయినా సావిత్రిబాయి పూలే కు విద్యను నేర్పి మహిళల విద్యకు కృషి సల్పిన మహోన్న తుడు సత్యశోధకు సమాజ్ అనే సంస్థను స్థాపించి ఎంతోమంది ప్రజల యోగక్షేమాలు చూసిన మహా మనిషి మహాత్మ జ్యోతి బాపూలే ఆయన జన్మించి 199 సంవత్సరాలు గడిచిన ఇప్పటికీ అందరి మనసుల్లో చిరస్మరణీయుడుగా కొనసాగు తున్నారు. నేటి యువత ఈ మహాత్ముని యొక్క అడుగు జాడల్లో నడుస్తూ సమా జానికి స్ఫూర్తిగా ఉండాలని మాట్లాడిన వక్తలు తెలియ జేసినారు. ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ డి శ్రీనివాస్ కో కన్వీనర్లు డి ఇస్మాలప్ప బీ మచ్చేందర్ రజినీ కాంత్ సమతా సైనికు దళ్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్ ముఖ్య సలహా దారులు రామచంద్ర భీమ్ వంశీ మొగులయ్య గౌతమ్ డి విటల్ కే బిచ్చయ్య సావిత్రిబాయి మహిళా సంఘం సభ్యులు రాజేశ్వరి సుమిత్ర శ్రీదేవి సంగీత భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జేపీసీ పేరుతో వస్సులకు పాల్పడితే పోలీసు కేసులు పెట్టండి

## టీఆర్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండాల్



**జహీరాబాద్, ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి న్యూస్)**
నియోజకవర్గ సంగారెడ్డి జిల్లా, తెలంగాణ నీతి నిజాయితీగా పని చేసుకోవడం మానేసి, కొంత మంది వ్యక్తులు సంఘాలని ఏర్పాటు చేసుకొని నియోజక వర్గంలో జనాలను, కంపెనీలను, అధికారులను బెదిరిస్తూ వసూళ్ల కు పాల్పడుతున్నారు. అలాగే ఈ మధ్య వివిధ పార్టీల నుండి నాయకులు కలిసి బీసీ జేపీసీ పేరుతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కానీ వీళ్లు బీసీ ల కోసం చేసింది వెలగబెట్టింది ఏమి లేదు కేవలం ఇలా సంఘాలను పెట్టుకొని వసూళు చేయడం తప్పా, కావున ప్రజలు ఇలాంటి సంఘాలని నమ్మి మోసపోవద్దు అని తెలిజేసు కుంటున్నాను అని అన్నారు. కంటే అన్ని సంఘాలకు లీగల్ గా గుర్తింపు ఉండదు. ఈ సంఘంలో పని చేస్తున్న కొంత మంది నాయకులు నియోజకవర్గంలో వసూళ్లకు, సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారనీ నా దృష్టికి వచ్చింది. అంతే కాకుండా బీజేపీ నుండి ఈ సంఘంలో పని చేస్తున్న వ్యక్తికి ఆల్రెడీ బీజేపీ పార్టీ నుండి సెటిల్మెంట్లు చేయకూడదు అని వార్నింగ్ కూడా జారి చేయడం జరిగింది అని తెలిసింది. కావున ఇలాటి సంఘాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఒక వేళ బెదిరింపు లకు పాల్పడితే పోలీసు వారిని ఆశ్రయించి వారి పైన కంప్లైంట్ ఇవ్వండి. అలాగే, బీసీల కోసం మేమే పని చేస్తున్నాము అని వారి మనుగడను కాపాడు కోవడం కోసం పార్టీ ల నుండి గాని లేదా ఇంకా వేరే వాళ్ళు స్వచ్ఛందంగా బీసీ ల కోసం పని చేస్తుంటే వారిపై ఈ సంఘం లో పని చేస్తున్న నాయకులు బట్ట కాల్చి మీద వేయడానికి ప్రయత్నిస్తున్నారు అని కూడా నా దృష్టికి వచ్చిందని అన్నారు. ఎన్నో దాడులని అదిగ మించి బీసీ ల కోసం పోరాడుతున్నా ఒకే ఒక్క నాయకుడు తీన్మార్ మల్లన్న గారు మరియు మా టీఆర్పీ పార్టీమాత్రమే అని ఈసందర్భంగా తెలియజేసుకుంటున్నాను ఎందుకంటే ఈ రోజు వివిధ పార్టీల్లో ఉన్న బిసి కోసం పోరాడటమే కాకుండా ఆయా పార్టీల్లో వారికి అవకాశాలు వస్తున్నాయి అంటే అది కేవలం మల్లన్న గారి వల్ల మరియు మా పార్టీ వల్లే అని కూడా తెలియజేసుకుంటున్నాను. ఇలాంటి సంఘాలని పెట్టుకొని బీసీ కోసం నీతిగా నిజాయితీగా పోరాడుతున్న మా లాంటి వాళ్ళ పేరు చెడగొట్టదు అని ఈ సంఘాలకి తెలియజేసుకుంటున్నాను.

# ప్రమాదాలకు పొంచి ఉన్న గుంతలను పూడ్చండి

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 11:**



నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని శివాజీ చౌక్, రాయిపల్లి రహదారి డివైడర్ వద్ద ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు ప్రజలకు ప్రమాదంగా మారాయి. ఈ గుంతల కారణంగా తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం రాత్రి ఈ గుంతలో పడడంతో పట్టణానికి చెందిన ఇస్మాయిల్ మరియు ఆయన కుమారుడికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు మరింత ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, ప్రజలకు ప్రమాదంగా మారిన ఈ గుంతలను వెంటనే పూడ్చి సమస్యను పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

## ఖేడ్ ఎస్సై రావుల శ్రీశైలం

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 11**




చట్టాన్ని ఉల్లంఘింస్తే చర్యలు తప్పవని నారాయణఖేడ్ ఎస్సై రావుల శ్రీశైలం అన్నారు. శనివారం సాయంత్రం పట్టణంలోని బసవేశ్వర చౌక్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనదారులు డ్రైవింగ్ సమయంలో హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం తప్పనిసరి అని తెలిపారు.వ్యక్తిగత మరియు వాహనాల ధ్రువీకరణ తప్పకుండ కలిగి ఉండాలన్నారు. పత్రాలు లేకుండా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక వేగంతో ప్రయాణించడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని, ప్రజలు బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా సరే ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ తనిఖీలో సిబ్బంది జైపాల్ రెడ్డి, యాదుల్,ప్రవీణ్, ఆదిత్య,గోపాల్, పండరీ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవనంలో మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 11 :**
నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అంబేద్కర్ భవనంలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర వైస్ చైర్మన్ వై. పండరి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బైండ్ల కృష్ణ, న్యాయవాది నాథన్ డానీ, సంజయ్ తదితరులు పాల్గొన్నారు. వారు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పూలే సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను స్మరించుకున్నారు. విద్య ప్రాముఖ్యత, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధి కోసం పూలే ఆశయాలను అందరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.

# రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన

## తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి

**జహీరాబాద్, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి న్యూస్)**




రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి హైదరాబాద్ దస్పల్ల హోటల్లో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి, వారు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు అభినందనలు తెలియ పరుస్తూ రాజ్యసభలో తెలంగాణ వాణీని మరింత బలంగా వినిపించి తెలంగాణ అభివృద్ధిలో మరింత భాగ స్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతి బాపూలే జయంతి వేడుకలు

**జహీరాబాద్, ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి న్యూస్)**



ఉల్లాస్ మాదిగ ఎమ్మార్పియస్ నియోజకవర్గ ఇంచార్జి ఆధ్వర్యంలో ఎమ్మార్పీయస్ కార్యాలయం నందు మహాత్మ జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం అబ్రహం మాదిగ ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఎంతో అకుంఠిత దీక్షతో దేశ ప్రజలనే తన స్వంత పిల్లలుగా భావించిన ఘనుడు జ్యోతిరావు పూలే. త్యాగానికి, అనురాగానికి మారుపేరైన జ్యోతి బాపూలే దంపతుల కృషి ఫలితమే మనందరి జ్ఞాన ప్రసన్నతకు మూల కారణాలు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సామాజిక విప్లవ కారుడు జ్యోతిరావు పూలే. దేశంలో అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారు. సమాజంలో సగభాగమైన మహిళలు అభివృద్ధి చెందకుండ సమాజం అభివృద్ధి చెందదని భావించారు,అందుకే స్త్రీలు విద్యావంతులు కావలని భావించి దేశంలో తోలి బాలిక పాఠశాల స్థాపించారు, బహుశా బాబాసాహెబ్ చెప్పిన “త్యాగం మరింత త్యాగం” అనే సూక్తి ఈ దంపతులను చూసే మనకందించుం టాడు. మనమంత కొత్తగా ప్రయోగాలు చేసేది ఏమీలేదు.కేవలం ఆ మహనీయులు చూపిన దారిని ఆచరిస్తే సరిపోతుంది అని కొని యాడారు. ఈ కార్యక్రమంలో.జైరాజ్ మాదిగ ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు,నిర్మల్ మొగుడం పల్లి మండల ఇంచార్జి, ఆగష్టిన్, మనోజ్, అజయ్, కిట్టు, సుకుమార్, మహేందర్, డేనియల్ రాజ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

కల్హేర్ 11 ఏప్రిల్. ప్రజాజ్యోతి



సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కలలోని ఊరువాడ గ్రామం తేడా లేకుండా సకల జనాలకు ఆత్మబంధువైన జ్యోతిరావ్ పూలే ఒక జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది చేసిన సేవలను గురించి మరియు పిడిత వర్గానికి అండగా నిలిచి చదువు రక్షణ. అందించిన సేవలను గుర్తించుకొని ప్రతి ఒక్కరు అతని అడుగుజాడల్లో నడవాలని వక్తలు గుర్తు చేసుకున్నారా ప్రతి యువతి యువకుడు జ్యోతి పోలియోకు అడుగుజాడల్లో నడిచి దేశానికి రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు దేవాలయాలు. కల్హే ర్. మార్ధి. బీబీపేట్. ఖాజాపూర్. కృష్ణపూర్. మాసనపల్లి. తదితర గ్రామాల్లో జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరిగింది . బీజేపీ మండల అధ్యక్షుడు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజిక విప్లవానికి పూలే నాంది పలికారని, ముఖ్యంగా మహిళా విద్యకు ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. కల్హే ర్. మండలం లోని కాంగ్రెస్ బూరుగుల పోచయ్య గైని దేవిదాస్.. పిట్ల శంకర్. జనార్ధన్ గౌడ్ సత్య గౌడ్. తదితర కాంగ్రెస్ నాయకులు నారాయణ, పండరి, అరవింద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాయికోడ్‌లో ఘనంగా ముగిసిన వీరభద్రేశ్వర జాతర ఉత్సవాలు



**రాయికోడ్ ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)**

మండల కేంద్రంలోని గల ప్రసిద్ధి చెందిన శ్రీ వీరభద్రేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. వారం రోజుల పాటు భక్తి శ్రద్ధల మధ్య కొనసాగిన ఈ జాతరలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, రథోత్సవం నిర్వహించగా, మండలంలో భక్తి పరవశం నెలకొంది. కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్ర మరియు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మొక్కులు తీర్చుకొని, జాతరను ఆధ్యాత్మిక వాతావరణంలో జరుపుకున్నారు. జాతరలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు,అన్నదాన కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తుల రాకపోకల నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. గ్రామ ప్రజలు, నిర్వాహకులు సమన్వయంతో ఈ జాతరను విజయవంతంగా నిర్వహించడంతో అందరూ సంతృప్తి వ్యక్తం చేశారు. మొత్తం మీద వీరభద్రేశ్వర జాతర రాయికోడ్ ప్రాంతంలో భక్తి, ఆనందాన్ని పంచుతూ విజయ వంతంగా ముగిసిందని ఆలయ కార్య నిర్వాహకులు తెలియజేశారు.




# బీసి కులసంఘాల ఆధ్వర్యంలో పూలే జయంతి కార్యక్రమం



**జహీరాబాద్, ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి న్యూస్)**

నియోజకవర్గ సంగారెడ్డి జిల్లా మహాత్మజ్యోతి రావు పూలే సామాజిక విప్లవ శిఖరం భారత దేశ సామాజిక చరిత్రలో అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, స్త్రీ విద్యకు ఆద్యుడిగా, సమ సమాజ స్థాపన కోసం పోరాడిన ధీశాలి మహాత్మా జ్యోతిరావు పూలే. వర్ణ వ్యవస్థ, అంటరానితనం, స్త్రీలపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా గళమెత్తిన తొలితరం సామాజిక విప్లవకారుడు ఆయన. 2026లో మనం ఆయన 199వ జయంతిని జరుపుకుంటున్న వేళ, ఆయన అందించిన స్ఫూర్తిని స్మరించుకోవడం మన బాధ్యత. జీవిత విశేషాలు, జ్యోతిరావు పూలే 1827, ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించారు. ఆయన కుటుంబం పూల వ్యాపారం చేసేది. అందుకే వారిని 'పూలే' అని పిలిచేవారు. చిన్నప్పటి నుండే సమాజంలోని అసమానతలను చూసి ఆయన చలించి పోయారు. ముఖ్యంగా ఒక స్నేహితుడి పెళ్లిలో కులం పేరుతో జరిగిన అవమానం ఆయన ఆలోచనా దృక్పథాన్ని మార్చివేసింది. అక్షరమే ఆయుధంగా – స్త్రీ విద్య: "విద్య లేకపోతే మతి తప్పుతుంది, మతి లేకపోతే నీతి తప్పుతుంది నీతి లేకపోతే గతి తప్పుతుంది" అని పూలే బలంగా నమ్మారు. మొదటి పాఠశాల 1848 లో పూణేలో బాలికల కోసం దేశంలోనే మొదటి పాఠశాలను స్థాపించారు. సావిత్రి బాయి పూలే: తన భార్య సావిత్రిబాయి పూలేకు స్వయంగా చదువు నేర్పించి, ఆమెను దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారు. సమాజం నుండి ఎన్ని అవమా నాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా పేదలు, దళితులు, మహిళలకు విద్యను చేరువ చేశారు. సత్యశోధక్ సమాజ్, 1873 సెప్టెంబర్ 24న పూలే 'సత్యశోధక్ సమాజ్' (సత్య అన్వేషక సమాజం)ను స్థాపించారు.

**మానవులందరూ సమానమని చాటడం**

పురోహిత వ్యవస్థ లేని సమాజాన్ని నిర్మిం చడం.అంటరానితనాన్ని రూపుమాపడం దీని ప్రధాన ఉద్దేశ్యాలు.ఆయన రాసిన 'గులాంగిరి' (బానిసత్వం) పుస్తకం సామాజిక బానిసత్వం పై ఎక్కుపెట్టిన అస్త్రం లాంటిది. మానవతా వాదిగా పూలే, పూలే కేవలం మాటలకే పరిమితం కాలేదు. అంటరానితనాన్ని నిరసిస్తూ తన ఇంట్లోని మంచినీళ్ల బావిని దళితుల కోసం తెరిచారు. వితంతువుల కష్టాలను చూసి ఓర్వలేక వారికి ఆశ్రయం కల్పించారు. అనాథ పిల్లల కోసం శిశు గృహాలను ఏర్పాటు చేశారు. ఆయన చేసిన అసాధారణ సేవలకు గుర్తింపుగా 1888లో ప్రజలు ఆయనకు 'మహాత్మ' అనే బిరుదును ప్రదానం చేశారు. నేటి సమాజానికి పూలే స్ఫూర్తి: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పూలేను తన 'గురువు'గా భావించేవారు. పూలే ఆశయాలే మన రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వానికి పునాదులు. నేటికీ విద్య అందరికీ సమానంగా అందాలన్నా, కుల వివక్ష లేని సమాజం ఏర్పడాలన్నా పూలే ఆలోచనలు ఎంతో అవసరం. మహిళా సాధికారతకు ఆయన వేసిన బాటలోనే నేటి మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపో తున్నారు. "నిజమైన ధర్మం అంటే తోటి మనిషిని గౌరవించడమే" అని చాటిన మహనీయుడు పూలే. ఆయన 199వ జయంతి సందర్భంగా, ఆయన ఆశయాల బాటలో నడుస్తూ, వివక్ష లేని, విద్యావంతు లైన నవ సమాజాన్ని నిర్మించడానికి ప్రతిన పూనుదాం. జై భీమ్.. జై జ్యోతి! "అక్షరం చుట్టూ చీకటి అలముకున్న వేళ.. జ్ఞాన దీపాన్ని వెలిగించిన సూర్యుడు పూలే!

**సంకెళ్లను తెంచేది కేవలం అధికారం కాదు**

అది పూలే నేర్పిన అక్షర సంస్కారం!" ఈ కార్యక్రమంలో హుగ్గెల్లి రాములన్న, డా. పెద్దగొల్ల నారాయణ, రాములు నేత, కొండపురం నర్సిములు, విశ్వనాథ్ యాదవ్, శంకర్ సాగర్, నరేష్ పాటిల్, శేఖర్ వడ్డే, జైపాల్, చెన్న బసవ, శభాష్, రమేష్ బాబు, మాదినం శివ ప్రసాద్, హన్మంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:సంగారెడ్డి, ఏప్రిల్ 11:**

మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు జిల్లాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, శాసనసభ్యులు చింతా ప్రభాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు తదితరులు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నటరాజ్ థియేటర్ సమీపంలో నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, మహిళా విద్య కోసం చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కలగాలని ఆశించిన గొప్ప సంస్కర్తగా ఆయనను కొనియాడారు. మహిళల విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవల వల్లనే నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. యువత ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి పాఠశాలలు, హాస్టళ్లలో అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నదని తెలిపారు. ముఖ్యంగా బాలికల విద్యాభివృద్ధి, భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, జిల్లాలో డిగ్రీ, జూనియర్ కళాశాలల బాలికలకు హాస్టల్ వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని అన్నారు. మహిళా విద్యకు పునాది వేసిన సావిత్రిబాయి పూలే సేవలను గుర్తుచేశారు. పూలే దంపతుల స్ఫూర్తితో యువత సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.జిల్లాలో బీసీ వసతి గృహాల్లోని విద్యార్థుల కోసం సి.ఎస్.ఆర్ నిధుల కింద రూ.35 లక్షలతో ట్రంక్ బాక్సులు తదితర సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. అలాగే రూ.1.52 కోట్ల వ్యయంతో హాస్టల్ భవనాల మరమ్మతులు చేపట్టినట్లు చెప్పారు. ఎస్ఎస్సి విద్యార్థులకు ఆల్-ఇన్-వన్ గైడ్స్ అందజేసినట్లు, గత సంవత్సరం పదవ తరగతిలో 99.5 శాతం ఉత్తీర్ణత సాధించారని, ఈ సంవత్సరం 100 శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.జిల్లాలోని బీసీ స్టడీ సర్కిల్స్ ద్వారా గ్రూప్స్, యూపీఎస్సీ పరీక్షలకు కోచింగ్‌తో పాటు అవసరమైన మెటీరియల్ అందించామని కలెక్టర్ తెలిపారు.బి సి ల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అంతకుముందు విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, జిల్లా సాంస్కృతిక సారథి కళాకారుల పాటలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జగదీష్, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

### చిన్నపిల్లలలో ఉబకాయం సమస్య తో దేశంలోనే కాదు

# ప్రపంచంలో పెద్ద సమస్యగా మారింది..



**కల్వర్ 11.,ఏప్రిల్. ప్రజాజ్యోతి**
కారణం,! సరియైన శారీరక శ్రమ లేకపోవడం తేలికపాటి ఆహారాలు తీసుకపోవడం.! ఫాస్ట్ ఫుడ్ జంక్ ఫుడ్ అలవాటు. నిద్ర లేకపోవడం. ఆటలతో పాటు వ్యాయామం చేయకపోవడం పలు కారణాలు కావచ్చు? నీటి అధునాత యాంత్రిక యుగంలో ప్రతి తల్లిదండ్రులకు ఆరోగ్య సమస్యపై నిషా రాత్రులు కలిగిస్తుంది ఊబకాయం అనే సమస్య. అనేది శరీరంలో అధిక కొవ్వు సంగ్రహణం వల్ల వచ్చే దీర్ఘకాలిక ఆరోగ్య సమస్య. పిల్లలలో ఇది మధుమేహం, గుండె జబ్బులు, శ్వాసకోశ సమస్యలకు దారితీస్తుంది.

## సమస్యలు

పిల్లలలో ఊబకాయం శ్వాస ఆడకపోవడం, కీళ్ల నొప్పి, స్లీప్ అప్నియా, టైప్-2 మధుమేహం, అధిక రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. మానసికంగా తక్కువ ఆత్మవిశ్వాసం, డిప్రెషన్ వచ్చే అవకాశం ఉంది.

**పిల్లలలో నివారణ**

పిల్లలకు పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు ఎక్కువగా ఇవ్వండి; జంక్ ఫుడ్, చక్కెర పానీయాలు నివారించండి. రోజూ 30-60 నిమిషాల

**వ్యాయామం**

(నడక, ఆటలు), స్క్రీన్ టైమ్ తగ్గించడం, 9-12 గంటల నిద్ర పొందించడం ముఖ్యం.

**డాక్టర్ సలహాలు**

బరువు ఎక్కువగా పెరిగితే శిశువైద్యుడిని చూడండి; దీవీ×, గ్రోత్ చార్ట్ చూసి నిర్ధారణ చేస్తారు. సమతుల్య ఆహారం, వ్యాయామం సూచిస్తారు; తీవ్రమైతే మందులు లేదా కౌన్సెలింగ్ ఇస్తారు.

**జాగ్రత్తలు**

పోర్షన్ కంట్రోల్ పాటించండి, కుటుంబంతో కలిసి ఆరోగ్యకరమైన అలవాట్లు పెంచండి. రెగ్యులర్ హెల్త్ చెకప్ చేయించండి, ఒత్తిడి నిర్వహణకు పిల్లల్లో ఊబకాయం దీర్ఘకాలిక వ్యాధులకు ప్రధాన కారణమవుతుంది, ఇవి వారి భవిష్యత్ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి.

**శారీరక వ్యాధులు**

టైప్-2 మధుమేహం: ఇన్సులిన్ నిరోధకత వల్ల చక్కెర స్థాయిలు పెరుగుతాయి. అధిక రక్తపోటు: గుండెపై ఒత్తిడి పెరిగి గుండె జబ్బులకు దారితీస్తుంది. గుండె జబ్బులు: అధిక కొలెస్ట్రాల్, మెటబాలిక్ సిండ్రోమ్ వల్ల ప్రమాదం ఎక్కువ

కొవ్వు కాలేయం (ఫ్యాటీ లివర్): కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం శ్వాసకోశ సమస్యలు: ఆస్తమా, స్లీప్ అప్నియా వంటివి

**ఇతర దీర్ఘకాలిక ప్రభావాలు**

కీళ్ల సమస్యలు: ఆర్థరైటిస్, నొప్పులు ఎముకలపై ఒత్తిడి వల్ల.

చర్మ వ్యాధులు: సోరియాసిస్, ఇన్ఫెక్షన్లు, దద్దుర్లు.

క్యాన్సర్ ప్రమాదం: పెద్దపేగు, గర్భాశయం, కాలేయం వంటివి పెద్దయవ్వులో

**మానసిక ప్రభావాలు**

ఊబకాయం వల్ల డిప్రెషన్, ఆందోళన, తక్కువ ఆత్మవిశ్వాసం వస్తాయి, ఇవి దీర్ఘకాలిక మానసిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. యోగా చేయించండి. పిల్లల్లో ఊబకాయం దీర్ఘకాలిక వ్యాధులకు ప్రధాన కారణమవుతుంది, ఇవి వారి భవిష్యత్ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి.

**ఇన్సులిన్ నిరోధకత ఎలా వస్తుంది**

అధిక కొవ్వు కణజాలం (ముఖ్యంగా పొట్ట చుట్టూ) కణాలు ఇన్సులిన్‌కు ప్రతిస్పందించకుండా చేస్తుంది, గ్లూకోజ్‌ను శక్తిగా మార్చలేకపోతాయి. ఫలితంగా రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి ప్యాంక్రియాస్ ఎక్కువ ఇన్సులిన్ ఉత్పత్తి చేస్తుంది, కానీ కాలక్రమేణా అది బలహీనపడుతుంది.

**పిల్లల్లో ప్రభావం**

నిష్క్రియ జీవనశైలి, జంక్ ఫుడ్ వల్ల కొవ్వు పేరుకుపోతుంది, ఇది ఇన్సులిన్ ప్రతిస్పందనను తగ్గిస్తుంది; టైప్-2 మధుమేహం మునుపటి కాలంలో పెద్దలకు మాత్రమే వచ్చేది, ఇప్పుడు పిల్లల్లో పెరుగుతోంది.

**ఇతర కారకాలు**

కుటుంబ చరిత్ర, తక్కువ వ్యాయామం ఈ ప్రమాదాన్ని మరింత పెంచుతాయి, ఎందుకంటే ఊబకాయం శరీర జీవక్రియను దెబ్బతీస్తుంది. పిల్లల్లో ఊబకాయం వల్ల టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడానికి జీవనశైలి మార్పులు చేయవలసి ఉంటుంది.

**ఆహార నియమాలు**

పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ప్రోటీన్లు ఎక్కువగా ఇవ్వండి; చక్కెర, జంక్ ఫుడ్, సోడాలు పూర్తిగా నివారించండి. పోర్షన్ సైజ్‌లు నియంత్రించి, కుటుంబంతో కలిసి ఆరోగ్యకరమైన భోజనాలు తినండి.

**వ్యాయామం**

రోజుకు 60 నిమిషాల చురుకైన ఆటలు, నడక, సైక్లింగ్ లేదా క్రీడలు చేయించండి; స్క్రీన్ టైమ్‌ను 2 గంటలకు పరిమితం చేయండి.

**ఇతర చర్యలు**

9-12 గంటల నిద్ర పొందించండి, ఒత్తిడి తగ్గించడానికి యోగా లేదా ఆటలు పెంచండి.

రెగ్యులర్ బీమి చెకప్‌లు చేయించి, డాక్టర్ సలహా తీసుకోండి; కుటుంబ బరువు నియంత్రణకు కలిసి పని చేయండి. పాఠశాలల్లో పిల్లల ఊబకాయం, టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించే చర్యలను అమలు చేయడానికి ప్రాక్టికల్ ఉదాహరణలు ఇక్కడ ఉన్నాయి.

**ఆహార చర్యలు**

మిడ్-డే మీల్‌లో పోషకాహారం

: బ్రౌన్ రైస్, దాల్, సీజనల్ కూరగాయలు, పండ్లు ఇవ్వడం; జంక్ ఫుడ్ విక్రేతలను క్యాంటీన్‌లో నిషేధించడం.?

వారానికి ఒక రోజు 'హెల్తీ ప్లేట్ డే': పిల్లలు తమ ప్లేట్‌లో పండ్లు 50%, కూరగాయలు 25%, ప్రోటీన్ 25% పూరించేలా పోటీ పెట్టడం.

**వ్యాయామ కార్యక్రమాలు**

డైలీ (పే ఈ) క్లాస్: ప్రతి రోజు 30-45 నిమిషాల ఆటలు (కబడ్డీ, ఖో-ఖో, రన్నింగ్); ఫిట్‌నెస్ ట్రాకర్ యాప్‌లతో పురోగతి ట్రాక్ చేయడం.

అసెంబ్లీలో వ్యాయామం: ఉదయం అసెంబ్లీ తర్వాత 10 నిమిషాల యోగా లేదా జుంపింగ్ జాక్స్ అందరితో చేయడం.

ఇతర అమలు విధానాలు

స్క్రీన్ టైమ్ రూల్స్: క్లాస్‌రూమ్‌లలో మొబైల్స్ డిపాజిట్ బాక్స్, రీసెస్‌లో బయట ఆటలు తప్పనిసరి.

పేరెంట్-టీచర్ మీటింగ్‌లు: ప్రతి నెలా (బీమి )చెకప్ రిపోర్టులు పంచుకోవడం, కుటుంబాలకు హోమ్‌వర్క్ లాగా ఆరోగ్య చిట్కాలు ఇవ్వడం.. ప్రతి ఒక్క ఇంటిలో కనీసం ప్రొద్దున సాయంత్రం 10 నుంచి 15 నిమిషాలు వ్యాయామ వ్యాయానికి కచ్చితంగా సమయాన్ని కేటాయించాలి పిల్లలకు మొబైల్ ఫోన్ల నుంచి జంక్ ఫుడ్ ఇతర ఇతర అలవాటుల నుంచి దూరం ముంచే బాధ్యత తల్లిదండ్రులకు ఉంది దాని అనుకూలంగానే పిల్లలు కూడా వారికి సహాయ సహకారాలు అందిస్తే ప్రపంచంలోని ఉపకాయ సమస్యను రూపుమాపడానికి కలిసి ఉంటే కలదు సుఖం అన్నట్టు అందరు కలిసికట్టుగా ఈ సమస్య నుంచి బయటపడవచ్చు లేకపోతే ఈ సమస్య రాచపండులా మారి దేశాన్ని కాదు ప్రపంచాన్ని చెడు కోరుతుందని నిపుణుల అభిప్రాయం.

### అంగన్వాడి పాఠశాలలో

## వార్షికోత్సవం కార్యక్రమం

### చిన్నారుల ప్రతిభకు అభినందనలు..

కొండాపూర్ ప్రజాజ్యోతి



కొండాపూర్ మండల పరిధిలోని హరిదాస్పూర్ గ్రామ అంగన్వాడి పాఠశాలలో వార్షికోత్సవం టీచర్ యేసుమని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రాంచందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులు సంవత్సరం పొడవునా నేర్చుకున్న విషయాలను ప్రదర్శిస్తూ అసెస్‌మెంట్ కార్డులు, ఆబ్జర్వేషన్ బుక్స్‌ను చూపించారు. వారు చేసిన ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అలాగే వెడ్డింగ్ థీమ్‌లో చిన్నారుల ప్రత్యేక ప్రదర్శన అందరినీ మంత్ర ముగ్ధులను చేసింది. సర్పంచ్ రాంచందర్ చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డ్రెస్సులు,మెడల్స్ అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల తల్లిదండ్రుల ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది.

### కొత్త ఎన్.ఎం.ఎం.ఎస్ ఆప్ గురించి

## ఉపాధి హామీ సిబ్బందికి అవగాహన

**ఏప్రిల్ 11, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మం డలం కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందికి అదేవిధంగా మెట్లకు ఎన్.ఎం.ఎం.ఎస్ నూతన ఆప్ గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ కూలీలకు వంద రోజులకు తగ్గకుండా పనులు కల్పించాలని సూచించారు. అదేవిధంగా మండల అభివృద్ధి అధికారి సత్యనారాయణ ఉపాధి హామీ సిబ్బంది మెట్లకు ప్లానింగ్ ప్రాసెస్, యుక్త ధార, భువన్ సమస్యలను వివరించి విశ్లేషించి క్లుప్తకరించి అవగాహన కల్పించారు. శిక్షణలో సూచించిన పై విషయాలను తూచా తప్పకుండా పాటించి ఉపాధి హామీ కూలీలకు తెలియజేయాలని అన్నారు. ఉపాధి హామీ కూలీలతో మర్యాద పూర్వకంగా వివహరించాలని పని ప్రదేశంలో సమయపాలన పాటించి పారదర్శకతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది,మెట్లు పాల్గొన్నారు.



